

మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 01- 07 - 2025

4 పేజీలు




# సీఎం పర్యటన నేపథ్యం లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు








## కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో సభాస్థలిని స్వయంగా పరిశీలించి ప్రజాప్రతినిధులకు , అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్

## వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని సూచన

**కొవ్వూరు/ తాళ్లపూడి జూన్ 30 మనం ప్రతినిధి :** జూలై 1 వ తేదీన కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆర్డీవో కార్తీధాత్మసభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ చినరాముడు, రాజమండ్రి ఆర్డీవో కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్. మురలీకృష్ణ , డీఎస్పీ జి.దేవకుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, స్థానిక కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.




అన్ని శాఖలు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. సమర్ధవంతమైన భద్రతా ఏర్పాట్లు,హెలిప్యాడ్, రూట్ మ్యాప్, ఇతర ఏర్పాట్లు చేయాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.



# రద్దు పరిచిన పాఠశాలలు పునరుద్ధరించాలి

## ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వినతి

ముదినేపల్లి , జూన్ 30 మనం న్యూస్ : ముదినేపల్లి మండలంలో చేవూరు , కాకరవాడ , కోడూరు , దాకరం , చినకామనపూడి , కొర్రగుంటపాలెం , వణుదుర్రు , దేవపూడి , వాడవల్లి యూపీ డి గ్రేడ్ కావడంతో ఆయా పాఠశాలలను 1-5 తరగతులను మాత్రమే నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలను యధాస్థితిని కొనసాగించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , ఎంపీటీసీ సభ్యులు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికు గ్రీవెన్ సెల్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న పాఠశాలలను డి గ్రేడ్ చేయడంతో విద్యార్థులు మండలంలో సుమారు 10 కి.మీ దూరం వెళ్లాల్సి వస్తుందని ప్రయాణ సౌకర్యం లేని పరిస్థితులు ఉన్నాయని ప్రజా ప్రతినిధులుగా ఉన్న తమకు ఏమాత్రం సమాచారం అధికారులు తెలపడం లేదని ప్రోటోకాల్ పాటించడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 30 మనం న్యూస్ :ఎన్టీఆర్** జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం ప్రత్యేక దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలసి సామినేని ఉదయభాను , సతీమణి విమల భాను, కుమారులు వెంకట కృష్ణ ప్రసాద్, కోడలు తదితర కుటుంబ సభ్యుల తో తిరుమల శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకున్నరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో సు పరిపాలన జరగాలని ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు పడి పంటలు పండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీనివాసుని ప్రార్థించినట్లు తెలిపారు.

# ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించకపోతే మరణమే శరణ్యం

## రైతులంటే కూటమి ప్రభుత్వానికి చులకన.

## గడిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే రైతులకు ఎంతో మేలు చేసింది.



**పోడూరు జూన్ 30 మనం న్యూస్ :** గడిచిన రబీ (దాల్వ )పంటకు సంబంధించి గత మే నెల తొమ్మిదో తారీఖున విక్రయించిన ధాన్యానికి 50 రోజులు గడుస్తున్న ఇంతవరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్రమైన ఆందోళన చెంది,తమ నిరసనను వ్యక్తం సేశారు.తక్షణమే ధాన్యం బకాయిలను చెల్లించకపోతే తమకు మరణమే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో పోడూరు, కవిటం, పోలవరం, జగన్నాథపురం,వేడంగి, గ్రామాలకు చెందిన సన్న, చిన్న కారు, కౌలు రైతులందరూ ఏకమై వారు రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యానికి డబ్బులు తమ ఖాతాలో ఇంత వరకు జమ కాకపోవడంతో తీవ్రమైన నిరసన కార్యక్రమాన్ని చేపట్టి పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేశారు.తదనంతరం తాసిల్దార్ ఎస్ఎం పాజిల్ కు వినతి పత్రాన్ని అందించి తక్షణమే తమకు రావలసిన ధాన్యం బకాయిల విడుదలకు కృషి చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎండనక వాననక రాత్రి పగలు తేడా లేకుండా ఆరుగాలం కష్టపడి అధిక వడ్డీకి అవకాశం ఉన్న ప్రతి చోట అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటను పండించామని.అలా కష్టపడి పండించిన పంటను ప్రభుత్వానికి విక్రయించి 50 రోజులు గడుస్తున్నప్పటికీ తమ ఖాతాలో డబ్బులు జమ కాలేదని తెలియజేశారు.తమకు రావలసిన ధాన్యం బకాయిల గురించి స్థానిక కూటమి నాయకులను ప్రశ్నిస్తుంటే రైతులకు ఎక్కువ పంట పండడంతో ప్రభుత్వం వారు ధాన్యం బకాయిలను చెల్లించడానికి ఆలస్యం అవుతుందని అంటున్నారని రైతులంటే ఈ కూటమి ప్రభుత్వానికి ఎంత చులకన భావనో దీన్నిబట్టి అర్థం అవుతుందని,కష్టపడి పంటను పండించే రైతుకు అదృష్టం కొలది పది బస్తాలు ఎక్కువ పడిన ప్రభుత్వం ఓర్చుకోలేకపోతుందని తమ బాధను వ్యక్తం చేశారు.గడచిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు విక్రయించిన ధాన్యానికి 48 గంటల్లో బకాయిలు చెల్లిస్తామని హామీని ఇచ్చి నేడు పండిన పంటను విక్రయించిన తర్వాత 50 రోజులు గడుస్తున్న ధాన్యం బకాయాలు చెల్లించకపోవడం రైతుల్ని మోసం చేయడమేనని దీనికి పౌరసరపారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కూటమి ప్రభుత్వం కన్నా గడిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే రైతులకు ఎంతో మేలు చేసిందని తెలియజేశారు.మరో ప్రక్క ఖరీఫ్ పంటను వేయటానికి పెట్టుబడికి డబ్బులు లేక ఇంట్లో మహిళల బంగారం కూడా తాకట్టు పెట్టి వ్యవసాయం చేయవలసిన దుస్థితి నేడు రైతుకు కలిగిందంటే దానికి కారణం ఈ కూటమి ప్రభుత్వం అభిలంబిస్తున్న పద్ధతులేనని తీవ్రంగా విమర్శించారు.అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పెట్టుబడి సాయం కింద 13,500 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసే వారిని, అలాంటిది కూటమి ప్రభుత్వం కూడా అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తానన్న 20 వేల రూపాయల పెట్టుబడి సాయం కూడా ప్రభుత్వం విడుదల చేసి హామీని నిలబెట్టుకోని రైతులని ఆదుకోవాలని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం రైతులు పడుతున్న కష్టాలను గమనించి తక్షణమే తమకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని లేనిపక్షంలో ఆత్మహత్య చేసుకోవడానికి కూడా వెనకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంద వెంకటరెడ్డి,మేడపాటి గోపాల్ రెడ్డి,తాడి రామకృష్ణారెడ్డి,మేడపాటి కుమార్ రెడ్డి, మేడపాటి బులిరెడ్డి,యల్లమెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ కుక్కల సూర్యనారాయణ, కేత శ్రీనివాస్, మంద సోమేశ్వర రెడ్డి, కాలా సత్యనారాయణ, నల్లమిల్లి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ వివరణ :-**

రైతులు అందించిన వినతి పత్రంపై తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ స్పందిస్తూ పోడూరు మండలంలో 35 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయవలసి ఉందని అయితే అంతకుమించి రైతుకులకు ఎక్కువ పంట పండడంతో ఈ రబీ సీజన్లో 45 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడంతో ఆ ఎగస్ట్రా కొన్న ధాన్యానికి మాత్రమే ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని అది కూడా మండల వ్యాప్తంగా మూడు కోట్ల రూపాయలు చిల్లర ఉంటుందని తెలియజేశారు. ధాన్యం బకాయిలు ప్రభుత్వం వారు వెంటనే చెల్లించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఇలాంటి సమస్యలు మరలా పునరావృతం కాకుండా కౌలు రైతు దారులు గుర్తింపు కార్డులు తీసుకుని ( సిసిఆర్ ) ఈ క్రాఫ్ లో పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని తెలిపారు.

# కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి..







కైకలూరు, జూన్ 30, మనం బ్యూరో : కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం శృంగవరప్పాడులో కొల్లేరు ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి తాను కైకలూరు నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు కొల్లేరు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని ఎంపీ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఎంపీగా విజయం సాధించిన అనంతరం కొల్లేరు ప్రాంత వాసుల సమస్యపై పూర్తి అవగాహన చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి నోచుకోదని, ఆ విషయంలో జోక్యం చేసుకోవద్దని కొందరు సన్నిహితులు తనను వారించినా, కొల్లేరు ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్న తాను వారి పక్షాన నిలబడినట్లు ఎంపీ స్పష్టం చేశారు. సమస్య ఎప్పటిలోగా పరిష్కారం అవుతుందనే నిర్దిష్టమైన గడువు తాను చెప్పలేనని, కొల్లేరు సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘంటాపథంగా తెలియజేశారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగానే, మానవతా దృక్పథంతో కొల్లేరు ప్రజల సమస్యకు పరిష్కారం చూపుదామని భరోసా కల్పించాలని ఎంపీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కొల్లేరు సమస్య అనే చిక్కుముడిని ఒక్కొక్కటిగా విప్పుకుంటూ ముందుకు వెళుతున్నట్లు ఎంపీ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ప్రతినిధులు కూడా సానుకూలంగానే నివేదిక సమర్పించారని ఎంపీ తెలిపారు. ఈ ప్రాంతంలో నెలకొన్న ఇతరత్రా సమస్యలను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వివరించనునట్లు ఎంపీ పేర్కొన్నారు. కొల్లేరు ప్రాంత వాసులు ధైర్యంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు అండగా ఉన్నాయని, త్వరలోనే శుభవార్త వింటారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా కల్పించారు. అనంతరం కొల్లేరు ప్రాంత ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. తొలిసారి తమ గ్రామానికి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు స్థానిక పెద్దలు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. అంతకు ముందు శృంగవరప్పాడుకు చెందిన మహిళలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతూ బ్రహ్మ రథం పట్టారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేటికోటలో కొలువైన శ్రీశ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

# ఇసుక అక్రమ తవ్వకాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు

## జే సి టి నిషాంతి



**అమలాపురం జూన్ 30: మనం ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగు తుందని, నదీ గర్భంలో అక్రమ ఇసుక తవ్వకాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు గై కొంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పర్యావరణ నిబంధన మేరకు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిలిపివేసి ప్రతి నియోజకవర్గంలో ఇసుక నిల్వ కేంద్రాల ద్వారా ఏ అవసరానికైనా ఇసుకను తరలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిర్వహించ కుండా గత మే 31వ తేదీ నుండి ఇసుక రీచుల కు వెళ్లే మార్గాలకు ట్రించు లు త్రవ్వడం జరిగిందని జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఈ నిషేధం అమలవు తుందని ఆయన స్పష్టం చేశారు. కపిలేశ్వరపురం తాత పూడి లలో ఇసుక త్రవ్వకాలకు ఇచ్చిన అనుమతులు కంటే ఎక్కువ పరిమాణంలో ఇసుక రీచులలో తవ్వకాలు అక్రమం గా నిర్వహిస్తున్నారా అనే కోణంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నేతృత్వంలోని రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించి బిల్లులు జనరేట్, ఇసుక విక్రయాల రికార్డులను పరిశీలించారు నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ నిషేధిత సమయంలో నిర్వహించరాదని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ పర్యావరణ నిబంధనల అతిక్రమించరాదన్నారు. భవన, సీసీ రోడ్ల నిర్మాణ రంగాల అవసరాలకు ఇసుక నిల్వ కేంద్రాల నుండి మాత్ర మే ఇసుకను సరఫరా చేస్తా రని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని ఇసుక రీచ్ లు వద్ద భూగర్భ గనుల శాఖ పటిష్ట నిఘాతో నిషేధపు ఆజ్ఞలు అమలు చేస్తోందని తెలిపారు. నదీ గర్భంలో ఇసుక తవ్వ కాలు నిషేధిత సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు ఇసుక నిల్వలను చేయడం జరిగిందని ఏ అవసరానికైనా నిల్వ కేంద్రం నుంచి ఇసుకను సరఫరా చేస్తారన్నారు. నదీ గర్భంలో ఇసుక రీచులకు గతంలో ఉన్న రహదారులకు అడ్డంగా ట్రించులు త్రవ్వ వడంతో పాటుగా నదీ గర్భంలోకి వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ తనిఖీ కార్య క్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాల కులు ఎల్. వంశీధర్ రెడ్డి ఆర్డీవో డి అఖిల, తాహ సిల్దార్ డి శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఏలూరు ఏ జి కిషోర్ బాబు రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# అష్టావధానం కార్యక్రమ నిర్వహణకు సత్కారం పొందిన బాలార్జున







**అమలాపురం జూన్ 30 మనం ప్రతినిధి :** అమలాపురంలో మహిళా మండలి భవనములో జరిగిన అష్టావధాన కార్యక్రమ సభాధ్యక్షులుగా మరియు సమన్వయకర్తగా వ్యవహరించినందుకు కవి వక్త వ్యాఖ్యాత ప్రశంసాపత్రాల రచయిత తెలుగు భాష ఉపాధ్యాయుడు బాలార్జున సత్యనారాయణ మాకే ను ఘనంగా సత్కరించారు.శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ మహిళా శతావధాని సంస్కృత భాష అధ్యాపకురాలు డాక్టర్ ఆకెళ్ళ బాలభాను అవధానం చేసారు. ఎనిమిది మంది పృచ్ఛకులతో సాగిన అష్టావధానంలో ఆద్యాంతం అద్భుతరీతిలో అవధాని విజయవంతంగా పూర్తి చేసి సభికుల అభినందనలను పొందారు. మరియొక శతావధాని జాన దుర్గా మల్లికార్జున రావు సంధానకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ విశిష్టమైన ప్రక్రియ అవధానం అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా కవి బాలార్జున సత్యనారాయణ వ్యవహరించారు. మరియు కార్యక్రమ సమన్వయకర్తగా చక్కని పాత్ర పోషించారు.ఈ సందర్భంగా బాలార్జునను సియిఓ కత్తిమండ ప్రతాప్ శతావధాని బాలభాను మరియు పృచ్ఛకులు ఆకొండి ధన్వంతరి నల్లా నర్సింహమూర్తి బివివి సత్యనారాయణ తోపెల్ల రామలక్ష్మి యొరుబండి సీతామహాలక్ష్మి ఆకొండి పవన్ కుమార్ శర్మ ఎందూరి సీత కమల కుమారి తదితరులు ప్రశంసా పత్రం అభినందన జ్ఞాపిక అందించి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బాలార్జునకు పలువురు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు అభినందనలు అందించారు.

# : జేపీసీ యూనియన్ సభ్యులకు మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి వైఎస్ఆర్సిపి నాయకులు





**జంగారెడ్డిగూడెం , మనం న్యూస్:** మున్సిపల్ ఇంజనీర్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘాల సమ్మె తదుపరి కార్యాచరణకు పిలుపుమేరకు కమిషనర్ కి సమ్మె నోటీసులు ఇచ్చి సోమవారం నుండి సమ్మెలోకి వెళ్లడం జరిగింది సోమవారం నుండి దసల వారీ కార్యక్రమంలో భాగంగా ఆందోళనలు నిరసనలు తెలియజేయడం జరుగుతుంది ఏపీ ఎమ్ ఈ డబ్ల్యు యు కమిటీ పిలుపుమేరకు సోమవారం నుండి జంగారెడ్డిగూడెం పట్టణంలో వీధిదీపాలు నిలుపుదల చేయడం జరుగుతుంది మా మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ న్యాయమైన కోరికలు ఈ ప్రభుత్వం తీర్చేంతవరకు దశల వారి కార్యక్రమంలో ఆందోళన చేపడతామని వీలైనంత త్వరగా మా కోరికలు మా డిమాండ్లు తీర్చకపోతే పట్టణంలో మంచినీరు సప్లై కూడా నిలుపుదల చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని యూనియన్ అధ్యక్షులు కంతేటి వెంకట్రావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి నిమ్మల సుబ్బారావు గౌరవ అధ్యక్షులు ముత్యాలరావు కొత్తూరు లక్ష్మణరావు దోనూరి నాగరాజు ఎం బాలు ఎం అప్పలస్వామి రవి అంజి ఎం రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు మా సమ్మెకు మద్దతుగా తెలిపిన జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు కంచర్ల వాసవి రత్నం కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య నేత్రు సుబ్బలక్ష్మి కంచర్ల గీత వర్గం ప్రసాద్ సంకు సురేష్ వైసీపీ నాయకులు బత్తిని చిన్న కంచర్ల విష్ణు నేత్రు గణేష్ తదితరులు యూనియన్ సభ్యులకు మద్దతు తెలిపినారుద.

# విద్యార్థుల కు రాత పుస్తకాలు పంపిణి చేసిన త్సవటపల్లి నాగు



**కాట్రేనికోన జూన్ 30 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పి 4 లో భాగంగా బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకున్న దాత త్సవటపల్లి నాగేంద్ర ( నాగు ) సోమవారం మడికి లక్ష్మి కుమార్తె లు ముగ్గురు చదువు కు అవసరమైన రాత పుస్తకాలు, వారి చుదువు కు అవసరమైన విద్యా సామాగ్రి ని చెయ్యేరు పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ చెల్లి సురేష్, మండల టీడీపీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు సమక్షంలో విద్యార్థులు కు పంపిణి చేశారు. బాగా చదువు కుని ప్రయోజకులు కావాలని సూచించారు. అనంతరం చెయ్యేరు హై స్కూల్ నందు చదువుకుంటున్న విద్యార్థులు అందరికి రాత పుస్తకాలు హై స్కూల్ ఆవరణలో ఎంపీడీఓ ఎస్ వెంకట చలం తహసీల్దార్ సుబ్బలక్ష్మి చేతులు మీదుగా పంపిణి చేశారు. విద్యార్థులు త్రాగు నీటి సరఫరా కు అవసరమైన టిన్ లను పంపిణి చేశారు. విద్యార్థులు చదువు కోసం పుస్తకాలు పంపిణి చేసిన నాగు ను చెయ్యేరు గ్రామ ప్రజలు అభినందించారు. ఇటువంటి మంచి ఆశయం ఉన్న వ్యక్తి గ్రామం లో ఉండటం వలన గ్రామం అభివృద్ధి చెందుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమం లో సర్పంచ్ చెల్లి సురేష్, టీడీపీ మండలం అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, వైస్ ప్రెసిడెంట్ సీ ఎం, ఎంపీటీసీ మట్టపర్తి మహాలక్ష్మి, నంద్యాల వెంకన్న బాబు, పంచాయతీ సెక్రటరీ విత్తనాల వెంకట రమణ, హై స్కూల్ హెచ్ ఎం టీ వెంకటేశ్వర రావు, సచివాలయం సిబ్బంది, చెయ్యేరు గ్రామ కమిటీ అధ్యక్షులు గిడ్డి చంటి, ఉచ్చిల నారాయణ ( డాన్ ), కొంకి శ్రీను, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


# గురుకుల పాఠశాల తరలింపు పట్ల విద్యార్థులు గగ్గోలు



**పాలకొల్లు, జూన్ 30, మనం ప్రతినిధి:** పాలకొల్లు బైపాస్ రోడ్డు లో ఉన్న గురుకుల పాఠశాల,( బీసీ హాస్టల్) ఎలమంచిలి మండలం కట్టు పాలెం గ్రామానికి తరలింపు పట్ల ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక శాతం మంది గగ్గోలు పెడుతున్నారు. పట్టణంలో అన్ని సౌకర్యాలకు అనువుగా ఉన్న తరుణంలో సౌకర్యాలు తక్కువగా ఉండే 8 కిలోమీటర్లు దూరంలో పల్లెటూరుకు పాఠశాలను తరలిస్తే ఎలా అని ఆవేదన చెందుతున్నారు. పాలకొల్లు అయితే అందరికీ సెంటర్లో ఉండేదని ఇప్పుడు అక్కడ పిల్లల్ని కలుసుకోవడానికి వెళ్లాలంటే ఎంతో కష్టపడాలని పలువురు తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన యజమాని ఖాళీ చేయు మనడం వల్లే తరలింపు:: పాలకొల్లు బైపాస్ రోడ్లు గల గురుకుల పాఠశాల భవనం యజమాని ఖాళీ చేయమని ఆదేశాలు ఇవ్వడంతో పాలకొల్లు ఏరియాలో భవనాలు లేక తరలించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తెలిపారు. మంత్రి నిమ్మల, జిల్లా కలెక్టర్ నాగరాణి, డీఈవో పర్మిషన్ కూడా తీసుకోవడం జరిగింది అని తెలిపారు.

# ఎం ఆర్ పి ధరల పట్టిక లు దుకాణాలు వద్ద ఏర్పాటు చేయాలి

## ఆర్ ఎం



**అమలాపురం జూన్ 30 మనం ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సమావేశం సోమవారం జరిగింది .ఈ సందర్భముగా ఏపీఎస్ఆర్టీసీకి సంబంధించి బస్సు స్టేషన్లో ఉన్న దుకాణములలో ప్రయాణికులకు కనపడే విధంగా ఎం ఆర్ పి ధరల పట్టిక ప్రతి దుకాణం వద్ద ఏర్పాటు చేయాలని , నాణ్యమైన పదార్థాలను మాత్రమే ఎం.ఆర్.పి మించకుండా అమ్మే విధముగా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని అధికారులను ఎ పి ఎస్ ఆర్ టి సి ఆర్ ఎం ఆదేశించారు. మరియు రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్ టి పి రాఘవ కుమార్ జిల్లాలోని డిపో మేనేజర్ లందరినీ ఆదేశించి యున్నారు.

# ఘనంగా గోపీ మాస్టర్ పదవి విరమణ కార్యక్రమం



**.కాట్రేనికోన జూన్30 మనం న్యూస్ :** ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి,పేద విద్యార్థులు ఉన్నతశిఖరాలకు చేరుకోవాలానే లక్ష్యంతో పాఠాలు చెప్పిన గోపి మాస్టారు నేటితో ఉపాధ్యాయవృత్తికి వీడ్కోలు పలికారు.చదువే సమాజంలో గౌరవప్రతిష్టలు, సిరిసంపదలు, ఉన్నతవిలువలు కలగజేస్తాయానే అంబెడ్కర్ ఆలోచన విధానంతో కష్టపడి చదువుకుని, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 34 సంవత్సరాలు విద్యార్థుల కు విద్యను అందించిన నీరుపూడి గోపాలకృష్ణ (గోపి మాస్టర్) సోమవారం కందికుప్ప జిల్లా పరిషత్ హైస్కూల్ ఉద్యోగవిరమణ చేశారు.గోపి మాస్టారు ప్రభుత్వ ఉపాధ్యాయూడిగా మొదలు పెట్టినదగ్గర నుండి, మాస్టారు సొంతమండలమైన కాట్రేనికోనలోనే ఎక్కువకాలం పనిచేసారు.గోపి మాస్టారు పదవివిరమణ సందర్బంగా ఆయన్ను అభినందించెందుకు కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.పదవి విరమణ అభినందనసభకు హాజరైన ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ గోపి మాస్టారు యూ టి యఫ్ సంఘాలకు ఊతం ఇచ్చారాని, విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించారని గోపి మాస్టారు సేవలను కొనియాడుతూ దుస్సాలవాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగిడి నాగేశ్వరావు,ఆకాశం శ్రీనివాస్, కందికుప్ప సర్పంచ్ చల్లగల వెంకట లక్ష్మి అప్పారావు,ఆర్ పి ఐ నాయకులు వజ్రపు శరత్,మాల మహానాడు నాయకులు వడ్డి శ్యామ్ ప్రసాద్,వరసాల చిన్నారావు,అయితా బత్తుల శ్రీనుబాబు,కాశి భారత్,బూల పృథ్వీ,కందికుప్ప జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక రాణి,సహచర ఉపాధ్యాయ సిబ్బంది,మండలంలో పనిచేసే ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

## ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్.







**రావులపాలెం జూన్ 30 మనం న్యూస్.** దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 436 మంది దివ్యాంగులకు సుమారు రూ 68 లక్షలతో 630 కృత్రిమ ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ఆర్థోపెడిక్, దృష్టి, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణతో పాటు ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతను అందిస్తుందన్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు వికలాంగులకు తగిన శిక్షణ ఇస్తుందని, గత ఏడాది నవంబర్ లో ఆలింకో సంస్థ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి దివ్యాంగుల్లో లోపాలను శాస్త్రీయపరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై జిల్లాకు రూ.4 కోట్లు సంస్థ కేటాయించిందని తెలిపారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ.68 లక్షలు (రూ.68,21,953) వెచ్చించినట్లు వివరించారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 101, ట్రై సైకిళ్లు 59, వీల్ చైర్లు 69, నడక కర్రలు 65 తో సహా మొత్తం 630 పరికరాలు ఈ కార్యక్రమంలో 417 దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీవో శ్రీకర్, అనపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం నడుం బిగిద్దాం

## డీఎస్పీ మురళీమోహన్

## శక్తి యాప్, రోడ్డు సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం.




**కొత్తపేట జూన్ 30 మనం న్యూస్.** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.వి కృష్ణారావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్ పి ఏ వి ఆర్.పి.బి. ప్రసాద్ పర్యవేక్షణలో కొత్తపేట సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సుంకర మురళీమోహన్ రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్,కొత్తపేట వీకేవి డిగ్రీ కాలేజీ నందు శక్తి యాప్ మీద అవగాహన సదస్సు డ్రగ్స్ అబ్యూస్ మీద అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని, వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళీ నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, కావున తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని, నేటి బాలలే - రేపటి పౌరులు కనుక ఆరోగ్యకరమైన, సమర్థవంతమైన పౌర సమాజాన్ని నిర్మించడానికి నడుం బిగించాలని పోలీసు అధికారులు విద్యార్థులకు సూచించారు. మీ పరిసరాలలో గంజాయి, మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకువచ్చిన శక్తి యాప్ ను వినియోగించుకోవాలని అన్నారు. మహిళలకు కష్ట సమయంలో శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని డిఎస్పీ తెలిపారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిఎస్పి తో పాటుగా రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, కొత్తపేట ఎస్సై సురేంద్ర, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలింకో సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి









## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎమ్మెల్యే బండారు.

**రావులపాలెం జూన్ 30 మనం న్యూస్.** ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) సేవలను సద్విని యోగపరుచుకొని సమా జంలో సకలాంగులు మాది రిగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ దివ్యాం గులకు పిలుపునిచ్చారు. సోమవారం రావులపాలెం కేంద్రంగా దివ్యాంగులకు ఉపకరణాలను జిల్లా కలెక్టర్, స్థానిక శాసనస భ్యులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన ప్రసంగిస్తూ కేంద్ర సామాజిక న్యాయం %ు% సాధికారత మంత్రిత్వ శాఖ, వికలాంగుల సాధికారత విభాగం వికలాంగులకు కృత్రిమ పరికరాలు, సంపరా చేస్తూ పునరావాస పంపిణీ ద్వారా సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. కార్పొరేషన్ కార్యకలాపాలకు లాభదాయకత ఉద్దేశ్యం కాదనీ ప్రధాన లక్ష్యం అధిక సంఖ్యలో వికలాంగులకు మెరుగైన నాణ్యత గల సహాయ ఉపకరణాలను అందిస్తుందన్నారు. అన్ని రకాల వికలాంగులకు సేవలం దించడానికి ఒకే పైకప్పు కింద వివిధ రకాల సహాయక పరికరాలను ఉత్పత్తి చేసే ఏకైక తయారీ సంస్థ ఆలింకో అన్నారు. గత నవంబర్ నెలలో ఏడు నియోజక వర్గాల పరిధిలో ఆలింకో సామాజిక న్యాయ సాధికార సంస్థ దివ్యాంగులకు వికలాంగత్వాలపై సర్వే నిర్వహించి అవసరమైన పరికరాలను ఆ సర్వే ప్రకారం గుర్తించి కృత్రిమ ఉపకరణా లను తయారుచేసి పంపిణీ ప్రక్రియలు చేపట్టారన్నారు. దీనిలో భాగంగానే ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఇటీవల రామ చంద్రపురంలోని ప్రస్తుతం రావులపాలెంలోనూ నిర్వ హించడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు కార్యాల యాలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లేందుకు అవసరమైన రాంపులు రీయిలింగులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. వారి యొక్క వికలాంగత్వాలను గుర్తించి మనుగడ సాగించేలా ఆలింకో చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవోలు దివ్యాంగుల సంక్షేమం పట్ల దృష్టి సారించి అర్హులందరికీ వికలాంగ పింఛన్లు మంజూరు చేస్తూ సామాజిక న్యాయం చేకూర్చాలన్నారు. స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యుల నేతృత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సామాజిక ఆర్థిక భద్రత కొరకై ఎన్టీఆర్ భరోసా ద్వారా అందించే పింఛన్లను పెంచి అందిస్తోందన్నారు. నియో జకవర్గ పరిధిలో 417 మంది దివ్యాంగులకు 630 ఉపకర ణాలను సుమారు రూ.68.21 లక్షల అంచనా వ్యయంతో సమకూర్చారన్నారు. వీటిలో బ్యాటరీ సైకిల్లు ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యం త్రాలు, సంక కర్రలు, అందులకు చేతి కర్రలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, కుష్టు వ్యాధిగ్రస్తులకు సెల్ఫోన్లు రక్షణ పరికరాలు వంటి 630 పరికరాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పి శ్రీకర్ ఆలింకో సహాయ సంచాలకులు సునీత, ప్రతినిధి సాయికుమార్, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి ఏ వై రాజు, ఎంపీడీవో ఇ మహేశ్వరరావు, తాహసిల్దార్ ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యనేరు డంపింగ్ యార్డ్ తరలించాలి

# ఏలూరు రోడ్డు గోతులు పూడ్చి ప్రమాదాలు నివారించాలి





**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 30 (మనం న్యూస్) :** మున్సిపల్ సమావేశం లో ఏకగ్రీ తీర్మానాలు మొక్కు బడీగాసమావేశం జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది స్థానిక బయ్యనేరు వద్ద శివాలయం సమీపంలో వున్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ మూలగా అటు భక్తులు ఇటు ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అక్కడి యార్డ్ ను మరో ప్రాంతం లో ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు కోరారు నాలుగవ వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ తాను గత నాలుగేళ్ల గా పోరాటం చేస్తున్నానని వాపోయారు డంపింగ్ యార్డ్ వల్ల తలెత్తిన ఇబ్బందుల గురించి మనం పలు దిన పత్రికలో ఫోటో లతో సహా వచ్చిన మొదటి పేజీ వార్త క్లిపింగ్ ఆయన సమావేశం లో ప్రదర్శించి ఆవేదన చెందారు దీనిపై ఛైర్పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ త్వరలో సమస్య పరిష్కారం అవ్వుతుందని హామీ ఇచ్చారు కమీషనర్ కెవి రమణ అక్కడ నుంచి డంపింగ్ యార్డ్ తరలించే ఆలోచన ఉందని తెలిపారు సుమారు రెండు రెండున్నర కోట్ల ఖర్చు తో నాలుగు ఎకరాల భూమి సేకరించి అక్కడ పర్మినెంట్ గా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు అలాగే రాజమండ్రి లో చెత్త నుంచి విద్యుత్ తయారీ కి ఏర్పాట్లు జరుగుతున్నాయని అప్పుడు చెత్త డైలీ తీసుకుని వెళతారని వివరించారు ప్రస్తుతం స్మెల్ రాకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు రోడ్ల పక్కన సెప్టిక్వ్యర్థాలు పోస్తే జరిమానా విధిస్తున్నట్టు తెలిపారు కాగా

ఏలూరు రోడ్డు అద్వానంగా ఉండడం వల్ల సాధారణ నిధుల నుండి పది లక్షల రూపాయలు కౌన్సిల్ తో తాత్కాలిక రిపేర్ చేస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారుదీని మీద చర్చజరిగింది. ఈ సమావేశంలో మొత్తం అజెండా అంశాలు అన్ని ఆమోదం తెలిపారు కేవలం 45 నిముషాలలో సమావేశం మిగిసిందిసమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ముప్పిడి అంజి, కంచర్ల వారత్నం కౌన్సిల్ సభ్యులు గీతాకుమారి , ఎల్ వి ఆర్ మాధవ, నె్రటూ సుబ్బలక్ష్మి తదితరులు మాట్లాడారు. కో ఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో చిట్టి అడవినితలపిస్తున్న పంట కాలువలు

## తూతూ మంత్రంగా పూడికతీతలు

## పర్యవేక్షణ లేని ఇరిగేష న్.అధికారులు





**గొల్లప్రోలు, జూన్ 30, మనం న్యూస్:** మండలం సీతానగరం లక్ష్మీపురం వీర్రాజు కాలవ ఓబందాబలబద్రంపాటికాలువపరిస్థితులు మరీ ఇంత దారుణమా అని రైతులుపేర్కొంటున్నారుగత జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇరిగేషన్ వ్యవస్థను గాలికి విడిచి పెట్టడంతో ఆరుగాలం పంటలు సాగుచేసే అన్నదాతలకు సాగునీరు అందించే వంటకాలువలు పిచ్చి మొక్కల పెరిగిపోయి కాలువలు అడవిని తలపిస్తుంటే సకాలంలో రైతులకుసాగునీరు ఇక్కట్లు తప్పలేదు దీనిపై రైతులు అనేక ఇబ్బందులుపడు తూ ఒరిస్సాగుకష్టతరంగా నెట్టుకు రావలసిన పరిస్థితులు కారణంగా 2024 అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలోకూటమి ప్రభుత్వంకొలువు తీరి గతప్రభుత్వంలోజరగని అభివృ ద్ధి ఇరిగేషన్ ఆర్ అండ్ బి అభివృద్ధికి శ్రీకారం చుట్టింది దీనిలోభాగంగా జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపిఠాపురం శాసనసభ్య డు పవన్ కళ్యాణ్ కి. పిఠాపురం యు కొత్తపల్లిగొల్లప్రోలు మండలాలరైతులు ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థపై దృష్టి నిలపాలని వేడుకున్నారు దీనిపై రాష్ట్రప్రభుత్వం 100 కోట్లరూపాయలు ప్రభుత్వంనిధులనుఇరిగేషన్ అభివృ ద్ధి పనులకుకేటాయించి వివిధజిల్లాల కలెక్టర్లకు ప్రణాళికలుఅమలుపరిచిన నేపథ్యంలోప్రభుత్వఆదేశాలప్రకారం జిల్లాఅధికారులుగొల్లప్రోలు పంట కాలువల పూడికతీతలు పనులకు సుమారు50లక్షలుప్రభుత్వ నిధులతో పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం జనసేనపార్టీఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస రావు తూర్పుడెల్టా చైర్మన్ సునీల్ కు మార్. స్థానిక నేతలుబసాచిట్టిబాబ కడారితమ్మయ్యనాయుడుపిఠాపుర మార్కెట్ కమిటీచైర్మన్ఇలాపలువు రు.జనసేన టిడిపి పార్టీ నాయకులు గొల్లప్రోలుసూరంపేటలో అట్టహాసంగా పంటకాలువల పూడికతీతపనులు ఇరిగేషన్ అధికారులతోకలసిప్రారంభించారు.వివరాల్లోకి వెళితే.ఆదిలో నే ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లుతూతూ మంత్రంగాపంటకాలువలపూడిక.తీ తలపనులు పై రైతులలో వ్యతిరేకత కట్టలుతెంచుకుంది.దీనిపైసంబంధిత ఇరిగేషన్ ఏఈ.డిఈల దృష్టికి రైతులు తీసుకువెళ్లిన ఫలితం శూన్యమేఅని రైతులువాపోతున్నారు.ఇప్పటికే తొలకరివరిసాగుకుఅన్నదాతలు సిద్ధంగా ఉన్నారు పంట కాలవల పనులు పూర్తికాలేదు అసంపూర్ణంగా మిగిలిపోయాయి అన్నారు7నెలలో సీతానగరంలక్ష్మీపురంమల్లవరం భూములఆయకట్టరైతులువరి నారుమళ్లు పెంచేందుక ిసిద్ధమవుతున్నారు.ఈ వారం10. రోజుల్లో ఇరిగేష అభివృద్ధి పనులుకాలువలువిస్తరణ పంటకాలు వలపూడికతీతలు గొల్లప్రోలు. మండలంలో అన్నదాతలురాశకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ శాఖాపరమైన చర్యలు చేపట్టి అసంపూర్ణంగా మిగిలి పోయినపంటకాలువలు పనులు.యుద్ధ పాతిపదికన పూర్తిచేసే విధంగాచర్య లు చేపట్టాలని గొల్లప్రోలురైతులు యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నారు..

# చిన్నపాటి వర్షానికే నీటమునుగుతున్న దారులు

## పట్టించుకొని పంచాయతీ కార్యదర్శి.





**కొత్తపేట జూన్ 30 మనం న్యూస్.** కొత్తపేట మండలం పలివెల గ్రామ చివారు పూజారిపాలెం గ్రామం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో ముందువరసలో ఈ గ్రామం ఉంటుంది. ఇక్కడ 450 కుటుంబాలు నివాసముంటున్న ఈ గ్రామానికి ప్రత్యేక పంచాయతీ లేకపోవడంతో గ్రామంలో ప్రతీ చిన్న సమస్య పై పలివెల గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి గ్రామ కార్యదర్శికి మొరపెట్టుకోవాల్సిందే, ఎన్నో సార్లు గ్రామ సమస్యలపై విన్నవించినప్పటికి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. దీనితో గ్రామస్తులు మా గ్రామానికి ప్రత్యేకంగా పంచాయతీ ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని, గ్రామంలో అక్కడక్కడా సిమెంట్ రోడ్డులు వేసినప్పటికి డ్రైనేజీ కట్టడం మరిచారు. చిన్నపాటి వర్షం పడితే చాలు రోడ్డుపై నీళ్లు నిల్వ ఉండి ఎటూ పోకుండా బురద బురద గా మారుతుంది. నీరు ప్రక్కకు వెళ్లేందుకు వీలుగా ప్రక్కన చిన్న గాడి త్రవ్వించమని పంచాయతీ కార్యదర్శి కి చెబుతున్నప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, దోమలు, పురుగులు, విష సర్పాలు ఇళ్లలోకి వస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పిర్యాదులలో కొత్తపేట మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పిర్యాదు చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలు వ్యాధుల బారిన పడకముందే సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుచున్నారు.

# మంచి వ్యక్తులను కోల్పోవడం బాధాకరం

## ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు.

## కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే సత్యానందరావు.








**ఆలమూరు జూన్ 30 మనం న్యూస్.** విధి నిర్వహణలో భాగంగా ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లు హైదరాబాద్ వెలుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎస్సై అశోక్ స్వగ్రామైన నరసాపురం వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కానిస్టేబుల్ జీవన్ కుటుంబ సభ్యులను ఆలమూరులో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇరువురు మంచి వ్యక్తులని, పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు.

# జోరుగా జిల్లా మహాసభలపై....సీపీఐ ఇంటింటి ప్రచారం...



**కుక్కునూరు, జూన్ 30 ( మనం న్యూస్) :** సీపీఐ పార్టీ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో సీపీఐ కుక్కునూరు సమితి కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని బరపటి నగర్,కొత్త నెమిలిపేట, రాయికుంట, గుండు గూడెం, జిన్నెల గూడెం గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలతో శాఖా సమావేశం నిర్వహించారు. జూలై 5వ తేదీ నుంచి 7 వరకు చింతలపూడిలో జరిగే జిల్లా మహాసభలకు సీపీఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని లక్ష్మయ్య కోరారు. అనంతరం జిల్లా మహాసభల పోస్టర్లను గ్రామాల్లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కూరాకుల.బాబురావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణలో వైద్య శిబిరాల పాత్ర ప్రశంసనీయం

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, తెలుగుదేశం పొలి ట్ బ్యూరో సభ్యులు టి డి జనార్ధన్





**జగ్గయ్యపేట జూన్ 30 మనం న్యూస్** : గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా మెరుగైన వైద్య సేవలు సామాన్యులకు సైతం అందుబాటులోకి వస్తున్నాయని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. వత్సవాయి గ్రామంలో గల హై స్కూల్ లో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి లోపములు ఉన్నవారికి ఉచితంగా కళ్ళజోడులు, శుక్లముల ఆపరేషన్లు చేయుట మరియు మోకాల్లు, కీళ్ల నొప్పులకు సంబంధించిన ఆర్థోపెడిక్ శిబిరం చెవి, ముక్కు, గొంతు సమస్యలకు సంబంధించి శిబిరం, స్కూల్ పిల్లలకు, గ్రామ ప్రజలకు జనరల్ వైద్య పరీక్షలు షుగరు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయుటకు గాను మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ తొండేపు దశరథ జనార్ధన్ తో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే అసలైన సంపద అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో సహాయకరంగా ఉంటాయన్నారు. జయప్రద ఫౌండేషన్ నిర్వాహకులు తొండపు జనార్ధన్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో వైద్య సేవకార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ఈ మెగా వైద్య శిబిరంలో వివిధ శాఖల నిపుణులైన డాక్టర్లు హాజరై ఉచితంగా వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సేవలను అందుకున్నారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, వాలంటీర్ల సహకారాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రశంసించారు. అనంతరం వత్సవాయి, షేర్ మహమ్మద్ పేట ప్రభుత్వ స్కూల్లో చదువుకొని త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు శాలువాతో సత్కరించి నేతలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకలు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి,తొండపు జగన్ మోహన్ రావు, కట్టా వెంకట నరసింహారావు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కనతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, నర్మనేని శ్రీను, మరియు వత్సవాయి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ్వీ కార్ షాప్పేతో భాగస్వామ్యంలో మిచెలిన్ టైర్లు & సర్వీసెస్ స్టోర్ ప్రారంభంతో

# దక్షిణ భారతదేశంలో వ్యాపార విస్తరణకు మిచెలిన్ ఇండియా ముందడుగు






**విజయవాడ, 30 ( మనం న్యూస్)** మిచెలిన్, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన టైర్ టెక్నాలజీ దిగ్గజం, విజయవాడలో సంఘ్వీ కార్ షాప్పేతో భాగస్వామ్యంలో తన మొదటి మిచెలిన్ టైర్స్ %డ% సర్వీసెస్ స్టోర్‌ను ప్రారంభించింది. ఇది కొచ్చి మరియు బెంగళూరు నగరాలలో ఇటీవల ప్రారంభించిన స్టోర్లను అనుసరించే ముందడుగుగా నిలిచింది. ఈ ప్రారంభంతో, దక్షిణ భారతదేశంలో మిచెలిన్ రిటైల్ ఉనికి మరింత బలోపేతం అయింది. ప్రస్తుతం మిచెలిన్‌కు బెంగళూరు, కొచ్చి మరియు విజయవాడలలో 15కు పైగా టచ్ పాయింట్లు ఉన్నాయి. 3000 చదరపు అడుగులకు పైగా విస్తరించి వున్న. ఈ స్టోర్ శ్రీరామ్ నగర్‌లోని సందడిగా ఉండే %వీ+% రోడ్, చంద్రమౌళిపురం వద్ద ఉంది. ఈ సెంటర్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డయాగ్నస్టిక్ టూల్స్, సమగ్ర శ్రేణి సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సౌకర్యం ద్వారా వినియోగదారులు ఖచ్చితమైన టైర్ అమరిక, రోడ్ ఫోర్స్ వీల్ బ్యాలెన్సింగ్, ఆధునిక అలైన్డ్ సిస్టమ్‌లను పొందవచ్చు. వీటి ద్వారా ఈ స్టోర్ విజయవాడలోని ప్రీమియం వాహన యజమానుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. మైలురాయి ఈవెంట్‌ను పురస్కరించుకుని మిచెలిన్ ఇండియా నేషనల్ సేల్స్ మేనేజర్ ప్రశాంత్ శర్మ మరియు సంఘ్వీ కార్ షాప్పె బృందం సంయుక్తంగా ఈ స్టోర్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ శంతను దేశ్‌పాండే, మేనేజింగ్ డైరెక్టర్, మిచెలిన్ ఇండియా ఇలా అన్నారు, "వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మిచెలిన్ వృద్ధి వ్యూహానికి దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ కీలకమైన మార్కెట్‌గా ఉంది. దక్షిణ భారతదేశం మార్కెట్‌లో భాగంగా, విజయవాడలో మా మొదటి మిచెలిన్ టైర్స్ %డ% సర్వీసెస్ స్టోర్ ప్రారంభించడం మా విస్తరణ వ్యూహంలో కీలక మైలురాయిని సూచిస్తుంది. మా ప్రపంచ స్థాయి ఉత్పత్తులు మరియు సేవలను ఆటోమోటివ్ ఔత్సాహికులకు దగ్గర చేయడానికి విజయవాడ మాకు బలమైన అవకాశాన్ని అందిస్తుంది. సంఘ్వీ కార్ షాప్‌తో మా భాగస్వామ్యం ద్వారా, మా వినియోగదారులకు నిజమైన ప్రీమియం మరియు నమ్మదగిన అనుభవాన్ని అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము." ఆంధ్రప్రదేశ్ ఆటోమోటివ్ అనంతర మార్కెట్‌లో విశ్వసనీయ బ్రాండ్‌గా పేరుగాంచిన సంఘ్వీ కార్ షాప్పె, టైర్లు, యాక్సెసరీలు, కార్ ఎలక్ట్రానిక్స్ వంటి విభిన్న ఉత్పత్తులు మరియు నిపుణుల పరిష్కారాలకు ప్రసిద్ధి చెందింది. ప్రీమియం కార్ కేర్ కోసం ఈ ప్రాంతంలో ఒకే చోట అన్ని సేవలు అందించే కేంద్రంగా ఇది విస్తృతంగా గుర్తింపు పొందింది. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక వాణిజ్య హబ్‌లలో విజయవాడ ఒకటి. ఇటీవలి ఐదేళ్లలో ఈ నగరం ప్రీమియం మరియు లగ్జరీ కార్ల యాజమాన్యంలో స్థిరమైన వృద్ధిని నమోదు చేసింది. ఇది వేగవంతమైన పట్టణీకరణ, పెరుగుతున్న పునర్వినియోగపరచలేని ఆదాయాలు, ఆటోమోటివ్ ఔత్సాహికుల పెరుగుతున్న కేటగిరీ కారణంగా, ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, మిచెలిన్ విజయవాడలో పెరుగుతున్న ఆటోమోటివ్ మార్కెట్‌కు మరింత సమీపంగా చేరుతూ, కస్టమర్ ప్రాప్యతను మెరుగుపరుస్తూ, సర్వీస్ ఎక్సలెన్స్‌కి కట్టుబడి ఉన్నదని చాటిచెప్పింది. పట్టణ వాహనదారుల పెరుగుతున్న అవసరాలు మరియు ఆకాంక్షలను తీర్చే దిశగా, మిచెలిన్ ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు మరియు స్థానిక నైపుణ్యాన్ని సమ్మిళితంగా వినియోగించే ప్రాంతీయ భాగస్వామ్యాలలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తోంది.

# తహసిల్దార్ సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం

## –పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి





**గొల్లప్రోలు, జూన్, మనం న్యూస్:** జూనియర్ అసిస్టెంట్ గా,డిప్యూటీ తహసిల్దార్ గా,తహసిల్దార్ గా సుదీర్ఘ కాలం పాటు రెవెన్యూ శాఖకు సత్యనారాయణ అందించిన సేవలు ప్రశంసనీయమని పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. గొల్లప్రోలు తహసిల్దార్ గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన ఎస్వివి. సత్యనారాయణను స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో సోమవారం అధికారులు,రాజకీయ నాయకులు,రెవిన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మర్రెడ్డి మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా పలు హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించిన సత్యనారాయణ రెవెన్యూ శాఖకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ఉన్నత ఉద్యోగిగా ఉన్న,ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఎటువంటి ధర్పం ప్రదర్శించకుండా తహసిల్దార్ సత్యనారాయణ ప్రజలకు అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి సత్యనారాయణను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని సూచించారు. అనంతరం పలువురు ప్రసంగిస్తూ గొల్లప్రోలు తహసిల్దార్ గా సత్యనారాయణ వచ్చినా తర్వాత చాలా వరకు రైతులు సమస్యలు పరిష్కారం అయ్యాయని కొనియాడారు. ఈ సందర్భంగా అధికారులు,పలు పార్టీలకు చెందిన నాయకులు రెవెన్యూ సిబ్బంది, కుటుంబ సభ్యులు పదవీ విరమణ పొందిన సత్యనారాయణను పూలమాలలు వేసి,సాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.

### జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణకు సన్మానం

గొల్లప్రోలు తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ పదవి విరమణ పొందిన కొండయ్యపాలెపు సత్యనారాయణను ఈ సందర్భంగా పలువురు ఘనంగా సత్కరించారు. ఆఫీస్ సబర్నేట్ గా, జూనియర్ అసిస్టెంట్ గా సత్యనారాయణ అందించిన సేవలను రెవిన్యూ సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను స్థానిక నాయకులు,రెవిన్యూ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బలిరెడ్డి గంగ బాబు,బస్వ చిట్టిబాబు, పర్ల రాజా, మామిడాల సూరిబాబు,పిల్లా శివకుమార్, జ్యోతుల శ్రీనివాస్, చెల్లి బోయిన సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి రావు చెన్నారావు, డిప్యూటీ తాసిల్దార్లు సౌమ్య, మస్తానీ, ఆర్ఐ. బాలకృష్ణ వీఆర్వోలు పరమేశ్వర రాజు,పెదిరెడ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నా పోరాటం సమానత్వం కోసమే..

## – ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్యామ్యుల్ జవహర్
## – జవహర్ సన్మానం సమకాలిన రాజకీయాలలో ఒక చరిత్ర ...
## పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్






రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూన్ 30 : దళిత జాతిలో జవహర్ ఆభరణం వంటి వ్యక్తి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ను ఎస్సీ కమీష చైర్మన్ గా నియమించడం పట్ల దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ పందిరి హాల్లో ఎస్సీ కమీషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్, దంపతులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బోయినపల్లి సుందరయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జవహర్ కు అప్పగించారని పేర్కొన్నారు. కొత్తపల్లి శామ్యూల్ జవహర్ దళితులలో ఆభరణం వంటి వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాలలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం జవహర్ అని కొనియాడారు. అట్టడుగు వర్గాల వారి అందరికీ సముచిత స్థానం కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ గా అవకాశం కల్పించారన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ గా ఏ ఇబ్బంది వచ్చినా కలెక్టర్ ను, ఎస్పీని సమాధానం చెప్పండి అని నిలదీసే అధికారం ఎసి కమిషన్ చైర్మన్ గా జవహర్ కు ఉందన్నారు. నూటికి నూరు శాతం దళిత వర్గాలకు సముచిత న్యాయం అందించగల వ్యక్తి జవహర్ అని అన్నారు. ఆయన మృదుస్వభావి అని, భార్య భర్తలు ఇద్దరూ టీచర్లు గా పనిచేశారన్నారు. వారి కుటుంబం ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చింది కనుక ఎస్సీలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు.

మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ గా పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. జవహర్ మంత్రిగా ఉన్న రోజులలో తాను అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలపై ఒక స్లిప్ ఇస్తే వెంటనే పరిష్కరించి తాను సమస్యలు పరిష్కరించినట్లు మరో స్లిప్పు అందజేసేవారని వివరించారు. ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించడంలో ముందుంటారన్నారు. ఎస్సీలలో మాల, మాదిగ, రెల్లి , ఇతర ఉప కులాలు వారు ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని సూచించారు. సన్మాన గ్రహీత ఎస్సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ మాట్లాడుతూ.. నా పోరాటం సమానత్వం కోసమేనని.. నాకు వివక్ష రూపుమాపే బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సమానత్వం, సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తామని, 59 ఉప కులాలు కలిసికట్టుగా పనిచేస్తే గౌరవంగా బ్రతుకుతామని ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్యామ్యుల్ జవహర్ పేర్కొన్నారు. ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు సమానత్వంతో జీవించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని వాటిని సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీలలో ఉన్న అన్ని కులాలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. హక్కుల కోసం పోరాటం చేయకుండా తెల్ల జెండా ఊపితే సమస్యలు పరిష్కారం కావన్నారు. తమ హక్కుల కోసం పోరాడు సాధించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆశిష్, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కిన నాగేంద్ర, దళిత ఐక్యవేదిక నాయకులు ధారా ఏసురత్నం, కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబురాజేంద్రప్రసాద్, ఎస్సీ , ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహా టీవీ కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల నిరసన







**జగ్గయ్యపేట జూన్ 30 మనం న్యూస్** : హైదరాబాదులో మహా టీవీ ప్రధాన కార్యాలయంపై శనివారం జరిగిన దాడిని నిరసిస్తూ జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మనోహర్ కు, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ పి వెంకటేశ్వర్లు కు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఏపీడబ్ల్యూజే నాయకుడు ముత్యాల సైదేశ్వర రావు, సీనియర్ పాత్రికేయులు టిఎల్ఎన్ ఆచార్యులు( మూర్తి, )యలదండి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్అడహాక్ కమిటీ సభ్యులు. అల్లి రవిచంద్ ,మైలా విజయపాల్. ఎస్. శ్రీనివాసరావు.డి. రామకృష్ణ. ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్కె నజీర్ మీరా, చింత శ్రీనివాసరావు, మాసెట్టి రమేష్ బాబు,శివాజీ ,కే ఎల్ న్ ప్రసాద్, ఆనంద్, జై వెంకట్రావు, పి వి ఎస్ ఎల్ ప్రభాకర్, ఆశీర్వాదం, సిహెచ్ రమేష్, రమణారావు, రామకృష్ణ, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పత్రికల ప్రతినిధులు మాట్లాడుతూ పత్రికల పైన పాత్రికేయుల పైన దాడిని తీవ్రంగా పరిగణించాలని దీనికి బాధ్యులకు తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు అత్యధిక ప్రాధాన్యత ఉందని పత్రిక స్వేచ్ఛను భంగం కలిగించేలా పత్రికల పైన పాత్రికేయుల పైన దాడులు పెరిగిపోయాయని దీని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. పాత్రికేయుల పైన పత్రికా కార్యాలయాల పైన దాడులు చేసే వారి పట్ల కఠినమైన చట్టాలను చేసి శిక్షించాలని కోరారు.

# సామ్‌సంగ్ భావి తరపు గెలాక్సీ ఫోల్డబుల్స్ కోసం ముందస్తు నమోదు కార్యక్రమం ప్రారంభం




**గాంధీనగర్ జూన్ 30 మనం న్యూస్:** తమ భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను జూలై 9న న్యూయార్క్‌లో సామ్‌సంగ్ విడుదల చేయనుంది. భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త ఏఐ శక్తితో వస్తాయి. వీటికి అద్భుతమైన హార్డ్‌వేర్ మద్దతు అందిస్తుంది. అధికారికంగా ఈ ఫోల్డబల్స్ ను విడుదల చేయటానికి ముందుగానే, భారతదేశంలోని కస్టమర్‌లు రూ. 2000 టోకెన్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా తదుపరి తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చు. కస్టమర్‌లు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ ఎక్స్ క్లూజివ్ స్టోర్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్, ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లను సందర్శించడం ద్వారా సామ్‌సంగ్ భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చు.

# ఉర్సా క్లస్టర్స్‌లో చేరిన ఇన్విడియా, ఒరాకిల్, ఆర్ఎస్ఏ ఎగ్జిక్యూటివ్‌లు




**గాంధీ నగర్ జూన్ 30 మనం న్యూస్:** భారతదేశపు మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ఏఐ మౌలిక సదుపాయాల ప్లాట్‌ఫామ్ డెవలపర్ ఉర్సా క్లస్టర్స్, తన తదుపరి దశ వృద్ధిని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సాంకేతిక నాయకుల నియామకాన్ని ప్రకటించింది. కంపెనీ పలు రాష్ట్రాలలో ఏఐ–ఆప్టిమైజ్ చేయబడిన డేటా సెంటర్‌ల నెట్‌వర్క్‌ను నిర్మిస్తుండడంతో, కొత్త నాయకత్వం భారతదేశ ఏఐ పరివర్తనను వేగవంతం చేసేందుకు ప్రపంచ అనుభవాన్ని, లోతైన డొమైన్ నైపుణ్యాన్ని తీసుకువస్తుంది. కొత్త నియామకాలలో ఎరిక్ వార్నర్ ఉండగా, ఆయన చీఫ్ రెవెన్యూ ఆఫీసర్‌గా చేరారు. సన్ మైక్రోసిస్టమ్స్, బీఈఏ సిస్టమ్స్, ఆర్ఎస్ఏ సెక్యూరిటీలలో నాలుగు దశాబ్దాలకు పైగా ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ నాయకత్వాన్ని తీసుకువచ్చారు. అధిక పనితీరు గల మౌలిక సదుపాయాల కోసం డిమాండ్ పెరుగుతూనే ఉండడంతో, వార్నర్ హైపర్‌స్కేల్ క్లౌడ్ ప్రొవైడర్లు, ఏఐ–ఫస్ట్ ఎంటర్‌ప్రైజెస్‌లతో కంపెనీ వాణిజ్య భాగస్వామ్యాలకు నాయకత్వం వహించనున్నారు.

# ఎస్ ఎస్ నగర్ రోడ్డుకు నిధులు మంజూరు చేయండి

## నేత్రు సుబ్బలక్ష్మి

## చినుకు పాటు వర్షం పడితే అధ్వానంగా మారిన రోడ్డు





**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 30 మనం న్యూస్:** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ 27వ వార్డు లో ఎస్ ఎస్ నగర్ లో అధ్వానంగా మారిన రోడ్డు ప్రజలు నడవడానికి మరియు స్కూల్ బస్సులు మరియు వాహనదారులు తిరగడానికి ఇబ్బందిగ ఉంటుందని పలుమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తెలియపరిచామని రెండుసార్లు 12 లక్షలు పెట్టి రెండుసార్లు కూడా రోడ్డు పోయకుండా క్యాన్సిల్ చేశారని ఆవేదన వ్యక్తం చేసిన 27వ వార్డు కౌన్సిలర్ నేత్రు సుబ్బలక్ష్మి గతంలో మున్సిపల్ సమావేశానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ దృష్టికి కూడా తెలియపరచడం జరిగినది కానీ ఇప్పటివరకు ఏటువంటి స్పందన లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు చినుకు పాటు వర్షం పడితే అధ్వానంగా మారుతుంది అని మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లు పోయవలసిందిగా మున్సిపల్ సాధారణ సమావేశంలో లేవనెత్తిన 27వ వార్డు కౌన్సిలర్ కనీసం మరమ్మత్తులైనా చేయాలని అక్కడ స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# శ్రీ అరుణాచల రమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాచకులకు గొడుగులు వితరణ



**రాజమహేంద్రవరం, మనం న్యూస్, జూన్ 30 :** రాజమహేంద్రవరం పుష్కర్ ఘాటు వద్ద శ్రీ అరుణాచల రమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో యాచకులకు గొడుగులు వితరణ కార్యక్రమం శ్రీ అరుణాచల రమణ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు అరుణాచల సంజయ్ మరియు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న వర్షాకాలంలో యాచకుల ఇబ్బందులు గుర్తించి రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద ఉండే యాచకులకు సుమారు 100 గొడుగులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు అరుణాచల సంజయ్ కుమార్తెలు యుక్త శ్రీ, దేవ్యంకా, తిరుమల శెట్టి సత్యనారాయణ, నందికోళ్ల శ్రీనివాస్, గోదావరి మా అధ్యక్షులు డి.ఎస్.ఎస్ శ్రీనివాస రావు, డాక్టర్.గిరిజాల సోమరాజు నాయుడు, బొంతు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల ధరలను రిసెప్షన్ కౌంటర్లలో ప్రదర్శించాలి

– నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టబద్ధమైన చర్యలు తప్పవు డిఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు

**రాజమహేంద్రవరం, మన న్యూస్, జూన్ 30** : ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్య సేవల ధరలను స్పష్టంగా స్థానిక భాష మరియు ఇంగ్లీష్ భాషలో ఆసుపత్రి రిసెప్షన్ కౌంటర్లలో 15 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా ప్రదర్శించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టబద్ధమైన చర్యలు తప్పవని తూర్పుగోదావరి జిల్లా డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగం, విజయవాడ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో 15 రోజుల వ్యవధిలో ఆసుపత్రిలో రిసెప్షన్ కౌంటర్ వద్ద వైద్య సేవ ధరలను ప్రదర్శించకపోతే ఏపీ ఏపీఎంసీఇ యాక్ట్ 2002 మరియు 2007 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ఆలోపథిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ రూల్స్ – 2007 నిబంధన 9 ప్రకారం తప్పనిసరిగా పాటించాలన్నారు. క్రింద సూచించిన అంశాలను, ముఖ్యమైన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఇది అత్యవసరంగా తక్షణ చర్యగా పరిగణించగలరని తెలిపారు. 1)సేవల రేట్లు : ఆసుపత్రులు అందించే ప్రతి సేవకు సంధిత ధరల పట్టికను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. 2)ధరల జాబితా పంపిణీ : ఏటా జూన్ 1 నాటికి ఆ ధరల జాబితాను రిజిస్ట్రేషన్ అధికారికి పంపించాలి. 3) తేలికగా అర్థమయ్యే విధంగా వివరణ : వైద్యం ప్రారంభ సమయంలోనే రోగి లేదా వారి తరుపు వారి కి సేవల వివరాలు మరియు ధరలను స్పష్టంగా వివరించాలి.

## పాక సత్యనారాయణకి గణ సత్కారం



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 30(మనం న్యూస్)** : భారత రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేడ్కర్ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తన జీవితాన్ని తన కుటుంబాన్ని త్యజించి భారత జాతికి ఒక దశ దిశ నిర్దేశన చేసారని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు (%వీూ%) పాక సత్యనారాయణ కొనియాడారు భారత రాజ్యాంగ నిర్మాణ దశలో డా. బి ఆర్ అంబేడ్కర్ కాంగ్రెస్ నాయకత్వం వల్ల ఎన్నో అవమానాలను కష్టాలను ఎదుర్కున్నారని చారిత్రక ఘట్టాలను ఉదహరిస్తూ వారి సుదీర్ఘమైన జీవితాన్ని వారు భారత జాతికి చేసిన సేవలను వివరించారు ఆంధ్ర ప్రదేశ్ బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ 4వ ఆవిర్భావ దినోత్సవాలు ఇటీవల భీమవరం అంబేడ్కర్ భవన్ లో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ తాళ్లూరి మధు అధ్యక్షతన ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ప్రముఖ విద్యావేత్త డా. అలుగు ఆనంద శేఖర్ భీమవరం నియోజకవర్గ %హూ=జూ% ఇంచార్జ్ చినమిల్లి వెంకటరాయుడు బిరుదుగడ్డ రమేష్ బాబు బీజేపీ నాయకులు బూసి బెనర్జీ అయినపర్తి శ్రీదేవి పాతపాటి హరికుమార్ రాజు కెప్టెన్ డా. పి వీరయ్య కోరం ముసలయ్య గాదిరాజు రామరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర %జీూజ% నాయకులు ఇటీవల రాజ్యసభకు(ఎంపి) ఎన్నికైన పాక సత్యనారాయణగారిని ఘనంగా సత్కరించారుముందుగా ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి పాక సత్యనారాయణ జెఏసి నాయకులతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు

## ఏడు వారాల ప్రదక్షిణలకు పెరిగిన భక్తులు



**పాలకొల్లు, జూన్ 30,మనం ప్రతినిధి** : పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లో వెంచేసియున్న శ్రీ క్షీరా రామ లింగేశ్వర స్వామి దేవుస్థానం లో సోమవారం ఏడు వారం లు ఏడు ప్రదీక్షణాలుల లో ఈరోజు పాల్గొన్న భక్తులుసంఖ్య 3000 మంది పైబడి ఉన్నారు.శ్రీ స్వామి వారి పంచ్ హారతి లు జరిగినవి. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని ధర్సనము చేసు కొన్నారు. ఆలయ కార్య నిర్వనాధికారి ఎం శ్రీనివాస్ రావు దర్శనం ఏర్పాటులు మరియు ప్రసాదం పంపిణి దగ్గరవు%శీ%డి పర్యవేక్షణచేసినారు. ఆలయ సూపర్నెట్ వాసు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ అందజేత..



**పాలకొల్లు, జూన్ 30,మనం ప్రతినిధి** :పాలకొల్లు పట్టణ పరిధిలో గల వీవర్స్ కాలనీ లో ఉన్న జీవి ఎస్ ఆర్ ఎం .మున్సిపల్ స్కూల్ లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలను మరియు పెన్న్ లు మరియు బిస్కెట్ ప్యాకెట్ లు అందజేసిన ప్రముఖ న్యాయవాది. కర్రా జయ సరిత. మాట్లాడుతూ విద్యతోనే అత్యుత్తమ విలువలతో కూడిన జీవితం వస్తుందని విద్యార్థులకు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రచార విభాగం ప్రదాన కార్యదర్శి పెచ్చేటి కృష్ణాజి , వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.., జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్ ,సినియర్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు ,, వీరా మల్లికార్జునుడు , రామాంజుల చిన మదు , పెచ్చేటి లక్ష్మి విమల , మరియు ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి. ఉపాధ్యాయులు లీలా కుమారి. మధు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బేవరేజెస్ కార్పొరేషన్ డీజీఎం కృష్ణ ప్రసాద్ పదవీ విరమణ





**మంగళగిరి జూన్ 30 మనం న్యూస్** : ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీబీసీఎల్) డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం–పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్) అడుసుమిల్లి వెంకట కృష్ణప్రసాద్ సోమవారం పదవీ విరమణ చేశారు. మంగళగిరిలోని కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెంకట కృష్ణప్రసాద్‌కు డైరెక్టర్ – ఎన్‌ఫోర్స్‌మెంట్ రాహుల్ దేవ్ వర్మ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. 1989లో ప్లాంట్ సూపర్వైజర్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి, అనంతరం అసిస్టెంట్ మేనేజర్ పదోన్నతి పొంది 2018లో నవ్య ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, గుడివాడ డిపోల అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి ఆపై డీజీఎంగా అత్యుత్తమ సేవలు అందించారని కార్పొరేషన్ సిబ్బంది ప్రశంసించారు. కార్యక్రమంలో ఏపీ బీసీఎల్ జనరల్ మేనేజర్ కే వి స్వామి ,డీజీఎం శరణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శిగా సుజాత ఉత్తమ సేవలు అభినందనీయం

ఎంపీడీవో బిఎస్ఎల్.మంగా కుమారి.

ఉత్తమ సేవలతో మంచి గుర్తింపు.

పదవి విరమణ చేసిన చిట్టూరి సుజాత దంపతులకు ఘనంగా సత్కారం.



**పోడూరు జూన్ 30 మనం న్యూస్** : పంచాయతీ కార్యదర్శి గా కడలి సుజాత అందించిన ఉత్తమ సేవలు అభినందనీయమని ఎంపీడీవో మంగా కుమారి కొనియాడారు.సోమవారం పోడూరు సమావేశ మందిరంలో వద్దిపర్రు పంచాయతీ కార్యదర్శి గా ఐదు సంవత్సరాలు అత్యుత్తమ సేవలు అందించిన సుజాత పదవి విరమణ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు గ్రామస్తులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.చుట్టూరి సుజాత దంపతులకు శాలువాలు, పూలమాలలు, పండ్లు,దుస్తులు, బహుమతులు బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈ సన్మానంలో కార్యక్రమంలో కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మంగాకుమారి, తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఈ ఓ పి ఆర్ డి ప్రభావతి, మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్రరాజు, సహ పంచాయతి కార్యదర్శులు పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం సుజాత అన్నారు. సమయపాలన, సమన్వయం, సహ ఉద్యోగులపై అభిమానం, సమస్యల పరిష్కారంలో చొరవ చురుకుతనం, నైపుణ్యం ఆమె 42 ఏళ్ల ఉద్యోగ సేవలలో మేమంతా నేర్చుకున్న ఎన్నో అనుభవాలు అన్నారు. ఆమె పదవి విరమణతో ఏర్పడిన దూరం తీరని లోటు అన్నారు. పదవి విరమణ కాలమంతా దేవుడు వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను దయచేసి సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. సుజాత భర్త చిట్టూరి వెంకటేశ్వరరావు దేవదాయ శాఖలో ఈవోగా పనిచేసే పదవి విరమణ చేశారన్నారు. వేంద్రలో జన్మించిన సుజాత కడలి అప్పారావు, పార్వతీదేవుల మూడవ కుమార్తె. సుజాత వెంకటేశ్వరరావు దంపతులకు కుమారుడు చంద్ర కిరణ్, కోడలు నీరజ, కుమార్తె జక్కం శెట్టి సూర్య కళ, అల్లుడు క్రాంతి కుమార్. వీరికి ఇద్దరు మనవరాలు.వీరంతా ఏకమై దంపతులను సత్కరించి వారి నుంచి ఆశీస్సులు పొందారు.దంపతులు మాట్లాడుతూ ఆత్మీయ లేని ఎందరో సహ ఉద్యోగులు, అధికారులు, కుటుంబ సభ్యుల సమక్షంలో మరుపురాని గుర్తుగా మా జీవితంలో మిగులుతుందని అభివర్ణించారు. కార్యక్రమంలో రావుపాడు సర్పంచి పెన్మెత్స విజయలక్ష్మి, రంగరాజు దంపతులు, వద్దిపర్రు సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్ర రాజు, ఎంపీపీ సుమంగళి, ఉద్యోగస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్రకాలువ ముంపు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నిధులు విడుదల

ఎర్రకాలువ ముంపుకు గురై పంట నష్టపోయిన 4,631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదల

2024 జులైలో భారీ వర్షాల వల్ల 3,071.41 హెక్టార్లలో పంట నష్టపోయిన రైతాంగం

ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసినందుకు నియోజకవర్గ రైతాంగం తరపున సీఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక ప్రణాళిక.. శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని వెల్లడి

మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావడంపై నియోజకవర్గద రైతాంగం హర్షం

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ను స కంసాలపాలెం రావిమెట్ల సింగవరం తాళ్లపాలెం రైతులు వర్షం వ్యక్తం చేస్తూ సన్మానించారు





**నిడదవోలు జూన్ 30 మనం న్యూస్** : గత సంవత్సరం జూలై, ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల ధాటికి నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ ముంపుకు గురై పంట నష్టపోయిన 4,631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ అందించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసినందుకు నియోజకవర్గ రైతాంగం తరపున సీఎం చంద్రబాబునాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో తమకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావడంపై నియోజకవర్గ బాధిత రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలపడమే గాక, సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 2024 జూలై నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ పొంగిపొర్లి, పలు గ్రామాల్లో పంటలు ముంపుకు లోనయ్యాయన్నారు. ఆ పరిస్థితులను తాను ప్రత్యక్షంగా చూశానని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో 3,071.41 హెక్టార్లలో పంటలు నష్టపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ పరిస్థితులను గమనించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి 4,631 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 కోట్ల 22 లక్షల 919 వేల పంట నష్టపరిహార సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడం, నాట్లు వేస్తున్న సమయంలో ఈ ఇన్ పుట్ సబ్సిడీ సాయం అందడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి దుర్గేష్ అన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వం ఎర్రకాలువ వరద నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ఏ చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రతి సంవత్సరం రైతులు నష్టాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఎర్రకాలువ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎర్రకాలువ ముంపు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని వెల్లడించారు..

## ఈ అలవాట్లు గుండె జబ్బులకు దారితీస్తాయి.. మహిళలు జాగ్రత్త..!

ఈ రోజుల్లో గుండెపోటు అనేది వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ కలవరపెడుతున్న సమస్య. ముఖ్యంగా మహిళల్లో గుండె జబ్బుల ప్రమాదం గురించి అవగాహన చాలా అవసరం. పురుషులతో పోలిస్తే మహిళల్లో గుండెపోటు లక్షణాలు భిన్నంగా ఉండవచ్చు. కొన్నిరకాల అలవాట్లు గుండెకు చేటు చేస్తాయి, అటువంటి అలవాట్ల విషయంలో మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు.

**ఎలాంటి అలవాట్లు గుండె జబ్బులకు దారితీస్తాయంటే..?**


మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు, గుండెపోటు కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. సాధారణంగా గుండెపోటు పురుషుల్లో ఎక్కువగా వస్తుందని భావించినప్పటికీ, మహిళల్లోనూ దీని ముప్పు గణనీయంగా పెరుగుతోంది. గుండె జబ్బులకు దారితీసే కొన్ని అలవాట్లను, వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**మహిళల్లో గుండెపోటు..**

గుండెపోటు లక్షణాలు పురుషులతో పోలిస్తే మహిళల్లో కాస్త భిన్నంగా ఉండవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఛాతీ నొప్పి, ఎడమ చేయి నొప్పి వంటివి పురుషుల్లో సాధారణంగా కనిపించే లక్షణాలైతే, మహిళల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వివరించలేని అలసట, తలనొప్పి, వికారం, దవడ లేదా వెన్ను నొప్పి వంటి అసాధారణ లక్షణాలు కూడా గుండెపోటుకు సంకేతాలు కావచ్చని వైద్యులుహెచ్చరిస్తున్నారు. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు.

**గుండె జబ్బులకు కారణమయ్యే అలవాట్లు..**

ధూమపానం, పరోక్ష ధూమపానం: ధూమపానం గుండె జబ్బులకు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, మహిళల్లో పరోక్ష ధూమపానం (పాసివ్ స్మోకింగ్) కూడా గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఇంట్లో కుటుంబ సభ్యులు ధూమపానం చేస్తే, ఆ పొగ పీల్చడం వల్ల మహిళల గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది.



అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు: జంక్ ఫుడ్, వేపుళ్లు, అధిక కొవ్వు పదార్థాలు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎక్కువ ఉప్పు, చక్కెర వినియోగం గుండెకు హానికరం. ఇవి కొలెస్ట్రాల్, రక్తపోటును పెంచి గుండె జబ్బులకు దారితీ స్తాయి. శారీరక శ్రమ లేకపోవడం: నిశ్చల జీవనశైలి గుండె ఆరోగ్యానికి చేటు చేస్తుంది. తగినంత వ్యాయామం లేకపోవడం వల్ల బరువు పెరగడం, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు తలెత్తి గుండెకు ప్రమాదాన్ని పెంచుతాయి.మానసిక ఒత్తిడి: ఆధునిక జీవితంలో ఒత్తిడి సర్వసాధారణం. ముఖ్యంగా మహిళల్లో ఇంటి, వృత్తిపరమైన బాధ్యతలు, హార్మోన్ల హెచ్చుతగ్గులు ఒత్తిడిని పెంచి గుండెపోటుకు కారణం కావచ్చు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

## కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు.. అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**మానసిక సమస్యలకు..**

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

**మహిళల సమస్యలకు..**

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చువుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపును పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.